www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం 29, జూన్ 2024 పేజీలు : 4

## బహుముఖ ప్రజ్ఞాశాలి పీవి

- దేశానికే వన్నె తెచ్చిన మాజీ ప్రధాని
- పీవి జీవిత చరిత్ర భవిష్యత్ తరాలకు మార్గదర్శకం
- పీవి నరసింహారావు జయంతి ఉత్సవాల్లో మంత్రి పొన్నం



వివరాలు 2లో



## విద్యావ్యవస్థకు తూట్లు..

# కార్పొరేట్లకు కోట్లు...

- మహబూబాబాద్ జిల్లాలో జోరుగా సాగుతున్న ప్రైవేట్ విద్యా వ్యాపారం
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- సర్కారు మారిన విద్యావ్యవస్థలో కనిపించని మార్పు
- ఆదేశాలకే పరిమితమైన విద్యాశాఖ
- ప్రభుత్వ విద్య వ్యవస్థపై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్న విద్యాశాఖధికారులు
- ప్రైవేటు కార్పొరేటు విద్యా వ్యవస్థకు వత్తాసు పలుకుతున్న అధికారులు...

2లో

మహబూబాబాద్ జిల్లాలో చుట్టుపక్క మండలంలో విద్యా వ్యాపారం జోరుగా సాగుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు. పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేటు విద్యా సంస్థలు ఆశలు చూపించి జాయిన్ చేస్తూ కోట్లకు కోట్లు గడ్డిస్తున్నారు. అధిక ఫీజులతో విద్యా వ్యాపారాని కొనసాగిస్తూ విద్యార్థులను అధిక ఫీజులతో మనోవేదనకు గురి చేస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు వారి సంస్థల్లో జాయిన్ అయ్యే ముందు డిజిటల్‌లో సినిమా చూపించి వారి విద్యాసంస్థ పేద, మధ్య తరగతి కుటుంబాల వారికి అనుకూలంగా ఫీజులు ఉంటాయని నమ్మబలికారు, తీరా అడ్మిషన్ ఇచ్చిన తరువాత ఎగ్జామ్ ఫీజులని, యూనిఫామ్ ఫీజులని, పాఠ్యపుస్తకాల ఫీజులని, అడ్మిషన్ ఫీజులని వీళ్లకు వేలు దొడ్డిదారిన దోచుకుంటున్నారు. కళాశాలలో చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్ ద్వారా ఉచిత విద్యను అందిస్తామని స్కాలర్షిప్ తోనే చదవచ్చని ఆశలు పెట్టి,తీరా అడ్మిషన్ ఇచ్చిన తరువాత ఎగ్జామ్ ఫీజులని, యూనిఫామ్ ఫీజులని, మెటీరియల్ ఫీజులని, అడ్మిషన్ ఫీజులని వీళ్లకు వేలకు వేలు దొడ్డిదారిన దోచుకోవటం పరిపాటిగా మారింది. చిన్నచిన్న గదుల్లో విద్య బోధన చేయటం మరియు కనీస విద్యార్హత లేకుండా ఉన్నవారికి ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయు లుగా పెట్టుకొని నడిపిస్తున్నారు. విద్యార్థులు జాయిన్ అయిన తరువాత అనేక పేర్ల మీద డబ్బులు గుంజటం వారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. తల్లిదండ్రులను జలగల్లా పీకుతూ సర్టిఫికెట్లు ఇవ్వమని మనోవేదనకు గురి చేస్తున్నారు. చేరే ముందు నమ్మించి చేర్పించుకు న్నారని నమ్మి జాయిన్ అయితే అనేక పేర్ల మీద డబ్బులు గుంజినట్టేట ముంచారని తల్లిదండ్రులు గోడు వెళ్ళబోస్తున్నారు.

- మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్



అంగన్వాడీ సెంటర్లలో నాణ్యమైన విద్య అందించేందుకు

# కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

2లో..

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమావేశం హాలులో అంగన్ వాడి సెంటర్ల లో నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి, మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 1437 అంగన్ వాడి కేంద్రాలు ఉన్నాయని,అందులో పిల్లలకి యూనిఫాం స్టిచ్చింగ్ ఎంతవరకు వచ్చింది ,అంగన్వాడీ కేంద్రాల ఆధునికీకరణ లో భాగంగా పిల్లలకి ఆకర్షణీయంగా ఉండేందుకు ప్రభుత్వ నిబంధనల మేరకు కలరింగ్ వేసేందుకు ముందస్తు ప్రణాళిక చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ని ఆదేశించారు. ప్రతి నెల 1 వ తేదీన విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ శానిటేషన్ రోజును జరుపుకోవడం జరుగుతుందని, అందుకు జిల్లాలోని ప్రతి అంగన్వాడీ సెంటర్ పరిదిలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులకు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించుటలో భాగం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

# ప్రేమ జంట ఆత్మహత్య..

- ఒకరి తర్వాత ఒకరు తరలిరాని లోకాలకు
- ప్రేమను గెలిపించుకోలేకపోతున్న జంటలు
- చివరకు విషాధాలుగానే...!





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ ):** రెండు మనసులను కలిపిన ప్రేమ.. రెండు కుటుంబాలను కలపలేకపోతోంది. చావడానికి ధైర్యం ఇస్తున్న ప్రేమ.. పెద్దల్ని ఒప్పించే శక్తి ఇవ్వలేకపోతోంది. కుల, మతాలకు అతీతంగా ఆదరించే ప్రేమ.. ప్రేమికులకు జీవితంపై భరోసానివ్వలేకపోతోంది. ప్రేమే ప్రాణంగా బతికే వారికి బతుకే నిజమైన ప్రేమ అని చెప్పలేకపోతోంది. ప్రేమను బతికించుకోవడం అంటే.. తమను తాము బలి ఇచ్చుకోవటం కాదు.. అనే నిజాన్ని ప్రేమికులకు మిగతా2 లో..

# ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

- అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు : కార్పొరేటర్ సాగర్‌గౌడ్
- తన్విహైట్స్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం
- 1000 మంది చదువుకునే విజ్ఞాన్ కళాశాల చుట్టుపక్కన మొత్తం సెల్లార్ తవ్వకాలు
- జరగరాని ప్రమాదం ఏదైనా జరుగుతూనే అధికారులు స్పందిస్తారా.?
- అక్రమ నిర్మాణాల పైన ఆర్ టి ఐ ద్వారా డాక్యుమెంట్స్ అడిగితే కూడా స్పందన లేదు
- కళ్లు ముందు అక్రమాలు జరుగుతుంటే అధికారులు ముడుపుల కోసమే ఇలాంటి అనుమతులు ఇస్తున్నారా.?

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్ :** అక్రమ నిర్మాణాలపై ఎన్ని పిర్యాదులు చేసినా పట్టించుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ సాగర్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మిగతా2 లో..



# విద్యావ్యవస్థకు తూట్లు.. కార్పొరేట్లకు కోట్లు...

(మొదటి పేజీ తరువాయి)

సరైన వసతులు లేకపోయినా ఉన్నట్లు అనుమతి పొంది అధికారులను మంచిగా చేసుకుని వారికి ఇచ్చే మామూళ్లను వాళ్లకు ఇస్తూ స్కూళ్లను నడిపిస్తున్నారు. అధికారులను నిలదీసిన వాళ్లకు అధికారులు మీరు ఎందుకు జైన్ అయ్యారు. ప్రైవేట్ సంస్థలు అంటే ఇలాగే ఉంటాయి మీకు ఇష్టమైతే ఉండండి కష్టమైతే మానేయండి అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనం కనిపిస్తుంది. అంతేగాని విద్యార్థులను రాసిరంపాన పెడుతున్న విద్యా సంస్థలపై ఏ రకమైన చర్యలు



తీసుకోకపోవడం గమనార్హం.ఇంత నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న అధికారులు ఉంటే పేద మధ్య తరగతి కుటుంబాలు విద్యార్థిని విద్యార్థులు ఎలా చదువులు ముందుకు వెళ్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముగాస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాడ్ లు వినిపిస్తున్నాయి.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముగాస్తున్న విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్వాడీ సెంటర్లలో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ఉన్న 333 ప్రభుత్వ అంగన్వాడీ సెంటర్లలో 20 సెంటర్లను గుర్తించి మోడల్ అంగన్వాడీ .కేంద్రాలుగా తీర్చిదిద్దేదుకు మౌలిక వసతులు కల్పించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లో ప్రస్తుతం కుటుంబ సర్వే జరుగుతుందని, సర్వే నివేదికలు ఆధారంగా అంగన్వాడీ కేద్రాల లో 0 నుండి 5 సంవత్సరాల పిల్లల న్యూట్రిషన్ తక్కువగా ఉన్న సామ్ ,ఎమామ్ పిల్లల సంఖ్యను గుర్తించి సమ్ పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా న్యూట్రిషన్ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వయసుకు తగిన ఎత్తు,బరువు పెరిగేలా న్యూట్రిషన్ మరియు ప్రోటీన్ ఆహారం లో మార్పులు చేసి సామ్ పిల్లల సంఖ్య ను తగ్గించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా పంచాయితీ శాఖల సమన్వయంతో పిల్లల అరోగ్య పరిరక్షణ పై తరచూ అవరెన్స్ కల్పించి, టీం వర్క్ చేసి పిల్లల భవిష్యత్ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి లను ఆదేశించారు.

జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ప్రతి నెల పోషక ఆహారం అందించి వారి ఆరోగ్య సంరక్షణలో భాగంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఏదైనా లోపం ఉన్నట్లు అయితే అందుకు తగిన ట్రీట్మెంట్ అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మదా,డిపివో హరి ప్రసాద్,అడిషనల్ డి ఆర్ డి ఓ శాంత కుమారి, జిల్లాలోని సిడిపివోలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సీతారామ ఎత్తిపోతల పథకం పంపు హౌస్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/అశ్వాపురం/జూన్ 28/అక్షరం న్యూస్ :** అశ్వాపురం మండలంలోని బిజీ కొత్తూరు సమీపంలో గల సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ను శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఆయనకు మ్యాప్ ద్వారా ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను వివరించారు. ఈ పంపు ద్వారా 1500 క్యూసెక్కుల నీరు వస్తుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 4 పంపుల ద్వారా 104 కిలోమీటర్లు నీరు పంపుటకు ప్రధాన కాలువ సిద్ధంగా ఉందని, ఆగస్టు మాసంలో నీరు విడుదల చేయుటకు అన్ని పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కాలువకు ఏన్కూరు వద్ద నాగార్జునసాగర్ కాలువకు అనుసంధానం చేయబడుతుందని తెలిపారు. తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో1.20 లక్షల ఎకరాలకు మొదటి విడతగా నీటి లభ్యత కల్పించబడును. ఈ విధంగా రాబోయే మూడు సంవత్సరాలలో విడతల వారీగా సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో 6.74 లక్షల ఎకరాలకు నీరు అందించబడునని



కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెంట్ ఇంజనీర్లు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పీవి



**హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్):** బహుముఖ ప్రజ్ఞాశాలి పీ.వి నరసింహారావు జీవిత చరిత్ర భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమని, దేశ ప్రధానిగా ఆయన చేసిన సంస్కరణలు దేశానికే వన్నె తెచ్చాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాజీ ప్రధాని పీవి నరసింహారావు 103 వ జయంతి ఉత్సవాలను ఆయన స్వగ్రామం వంగర లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పీ వి నరసింహారావు కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన పీ వి సంస్మరణ సభలో మంత్రి పొన్నం ప్రసంగించారు. మాజీ ప్రధాని పీ వి నరసింహారావు మనందరికీ ఆదర్శప్రాయుడని, ప్రపంచంలోనే అపర మేధావి అని కొనియాడారు. పీ వి ఇంట్లోనే, ఆయన జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. జయంతి వేడుకలతో పాటు, ఆయన స్వగృహంలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ప్రధానికి 14 భాషలే కాకుండా, 15 వ భాష ఆయన మౌనమేనని సభలో చమత్కరించారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో మౌనముని చేపట్టిన సంస్కరణల వల్లే దేశం వృద్ధి చెందిందని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పీ వి నరసింహారావు పాలనా దక్షత ఉన్న మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. పీ వి స్వగృహంలో, ఆయన జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పీ వి స్వగ్రామానికి రావడానికి అవకాశం కల్పించిన మాజీ సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఎందుకంటే చంచల్ గూడ జైల్లో ఉన్నప్పుడు పీవి నరసింహారావు గురించి తెలుసుకున్నానని, అప్పుడే ఆయన స్వగ్రామం వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మైనార్టీలో ఉన్న ప్రభుత్వాన్ని నడిపిన దమ్మున్న నాయకుడు పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, పొన్నాల మురళి, మాడుగుల గోపి, గజ్జల రమేష్, గజ్జల సురేష్, గుడికందుల రాజు, పోగుల శ్రీకాంత్, చిట్కూరి అనిల్, బొల్లంపల్లి కాంతారావు, అంబాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏసిపి



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 28(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ ను కాజీపేట ఏసిపి తిరుమల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాల గూర్చి ఎస్ఐ వెంకటేశ్వర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి , పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లోని సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రేమ జంట ఆత్మహత్య ..

(మొదటి పేజీ తరువాయి)

అర్థమయ్యేట్లు వివరించలేక పోతోంది. ఫలితంగా.. ప్రేమించిన వారితో కలిసి బతలేక.. చావులోనైనా తోడుగా ఉండాలనే క్షణికావేశాలతో అర్థంతరంగా తనువు చాలిస్తున్నారు కొందరు యువత. ప్రేమ బాసలు చేశారు...పెళ్లి చేసుకుందామనుకున్నారు. ఇంట్లో పెద్దలకు తెలిస్తే ఏమయిపోతుందో అన్న ఆందోళనతో క్షణికావేశంలో నిర్ణయం తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ ప్రేమజంట ఆత్మహత్య చేసుకోగా ప్రియుడు చికిత్స పొందుతు చనిపోగా ప్రియురాలు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడంతో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి . స్థానికుల వివరాల ప్రకారం గూడెం గ్రామానికి చెందిన పెంట చందు, భాగ్యలక్ష్మిఅనే ప్రేమికులు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారుఅయితే ఇద్దరి సామాజిక వర్గాలు వేరు కావడంతో ఇరు పక్షాల పెద్దలు అంగీకరించక వీరి ప్రేమకు పెద్దలు ఒప్పుకోక పోవడంతోఈనెల 24 న కరీంనగర్ లోని ఉజ్వల పార్క్ లో గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. ఇందులో చందు ను లో కరీంనగర్ లో ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందుతున్న తరుణంలో అక్కడికక్కడే మృతి చెందాడు ప్రియురాలు భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ప్రేమ జంట ఆత్మహత్య చేసుకొని మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి . ప్రేమ మైకంలో పడి క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుని.. అర్ధాంతరంగా తనువు చాలిస్తూ... తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్నారని ఈ విధంగా చేయవద్దని పలువురు యువతకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

(మొదటి పేజీ తరువాయి)

అక్రమ నిర్మాణాల పైన అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు స్పందించడం లేదన్నారు. ఐదు నెలల క్రితం రతన్ దీప్ సూపర్ మార్కెట్లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అయితే యధావిధిగా నిర్మాణం చేపడుతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. మరో మారు ఇలాంటి ఘటన చోటు చేసుకుంటే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. రతన్దీప్ సూపర్ మార్కెట్ పక్కనే అపార్ట్మెంట్స్ ఉన్నాయని అపార్ట్మెంట్లో నివసిస్తున్న వారికి ప్రమాదం పొంచి ఉందని ఆయన తెలిపారు. ఫైర్ సేఫ్టీ నిబంధన విరుద్ధంగా నిర్మిస్తున్నారని రతన్ దీప్ సూపర్ మార్కెట్ పైన ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం ఎలాంటి యాక్షన్ తీసుకోవడం లేదన్నారు. కార్పోరేషన్ పరిధిలోని హైదర్షా కోట్ నుంచి గంధంగూడ వెళ్లే దారిలో తన్వి కన్స్ట్రక్షన్ అనుమతులకు మించి నిర్మాణం చేపడుతుందన్నారు. గతంలో ముందస్తు చర్యలు తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ అధికారులకు సీడీఎంఏ చీఫ్ సెక్రటరీ కి సైతం పిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- డ్రైనేజీలకు శంకుస్థాపన చేసిన ఎంపీటీసీ ప్రభాకర్ రావు**



**ఖమ్మం/ తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో ఎంపీటీసీ పరిధిలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం తల్లాడ మండలంలోని అంజనాపురం గ్రామంలో రూ 10 లక్షల ఎమ్మెల్యే నిధులతో మంజూరైన డ్రైనేజీలకు ఆయన శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వర్షాకాలంలో మురికి నీరు రోడ్లపైకి చేరుతుంటే వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనాపురం గ్రామం మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, నాయకులు పులి కృష్ణయ్య, కార్యదర్శి శ్రీను, కొమ్మినేని చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/ తల్లాడ జూన్ 28 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల కృష్ణమూర్తి అనారోగ్యానికి గురికావడంతో మంత్రి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం కృష్ణమూర్తి కుమారుడితో కొద్దిసేపు మాట్లాడారు. మంత్రిని కలిసేందుకు వచ్చిన మండల నాయకులను పేరుపేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతి రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కొమ్మినేని ప్రభాకర్ రావు, సరికొండ అప్పలరాజు, మారెళ్ళ మల్లికార్జునరావు, సామినేని రామ అప్పారావు, రాయల రాము, వేమి శెట్టి నాగన్న, దీవెల వెంకటేశ్వరరావు, అనుమోలు బుద్ధి సాగర్, తదితరులు ఉన్నారు.

## ఆలస్యంగా వెలుగులోకి గుడిలో చోరీ




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 28/ అక్షరం న్యూస్ :** హనుమాన్ దేవాలయంలో చోరీ అయిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గంధంగూడలోని శ్రీనివాసనగర్ కాలనీలో హనుమాన్ దేవాలయంలో అర్ధరాత్రి 2.30 గంటల ప్రాంతంలో దొంగలు ఆలయంలోకి దూరారు. ఆలయంలో హుండీని కట్టర్ సహాయంతో పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఆస్తి పన్ను రేట్లు తగ్గింపుకు చర్యలు

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**




**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూన్ 28, అక్షరం న్యూస్:** మున్సిపల్ పరిధిలోని ప్రజలపై పన్నుల భారం తగ్గించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అధ్యక్షతన నిర్వహించిన సుల్తానాబాద్ మున్సిపల్ సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ తో పాటుపాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ఆస్తి పన్ను,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ప్రజలపై అధికంగా పడి ఇబ్బంది పడుతున్నారని, వాటిని తగ్గించేందుకు కృషి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రజలందరికీ అనుకూలంగా ఉండే విధంగా పన్నులు విధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మున్సిపల్ పరిధిలో అన్ని హంగులతో అధునాతన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని 11 కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ లో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, అలాగే తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గట్టేపల్లి క్రాసింగ్ రోడ్డు వరకు 2.8 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వివరించారు. త్వరలో మరిన్ని నిధులు కేటాయించి మున్సిపాలిటీకి ఆధునిక శోభను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ను సుల్తానాబాద్ మున్సిపల్ కు ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. అనంతరం సమావేశం పలు అంశాలపై కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్చాలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సును అడ్డుకున్న గ్రామస్తులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 28(అక్షరం న్యూస్):** తమ గ్రామానికి చెందిన విద్యార్థులను ప్రైవేట్ స్కూల్ కు పంపించబోమని, గ్రామస్తులు ప్రైవేట్ స్కూల్ బస్సును అడ్డుకున్నారు. ఈ సంఘటన మండలంలోని కొత్తకొండ గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంలో భాగంగా కొత్తకొండ గ్రామస్తులు, గ్రామంలోకి ప్రైవేట్ స్కూల్ బస్సులు రాకుండా అడ్డుకున్నారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి, పిల్లలను స్కూళ్లలో చేర్పించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం తదితర వసతులు లభిస్తున్నాయని గ్రామస్తులు అన్నారు.



## 100పడకల ప్రభుత్వ అస్పత్రి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) జూన్ 28:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మించనున్న 100పడకల ప్రభుత్వ అస్పత్రి నిర్మాణానికి ఆర్టీసీ కి సంబదించిన స్థలాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్యం అందుబాటులో ఉంచాలానే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రజలందరికి అందుబాటులో ఆర్టీసీ కి చెందిన 4ఎకరాల స్థలం ఉందని, ఆ స్థలం ఏరియా అస్పత్రి నిర్మాణానికి అనువైన స్థలమని పేర్కొన్నారు. 2001లో ఆర్టీసీ డిపో ఏర్పాటు కోసం ప్రయివేట్ స్థలాన్ని కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థ అప్పగించడం జరిగిందని కానీ 23సంవత్సరాలు గడిచిన ఆ స్థలాన్ని ఆర్టీసీ వినియోగించుకోలేకపోయిందని తెలిపారు. నిరూపయోగంగా ఉన్న ఆ స్థలాన్ని వైద్య ఆరోగ్య శాఖ బదలాయిస్తే 100పడకల ఏరియా అస్పత్రి నిర్మాణానికి సరిగ్గా సరిపోతుందని తెలిపారు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వీలైనంత తొందరలో రాష్ట్ర ప్రభుత్వం ఆ స్థలాన్ని బదలాయించి అస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు సరిపడా సబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. అదే విధంగా మండలానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యా ప్రమాణలను మెరుగు పరిచి ఉన్నతమైన, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందే విధంగా అలాగే పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ బాగుండాలి.. అందులో మనము ఉండాలి

**- వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ – 28 (అక్షరం న్యూస్):** గుండె శస్త్రచికిత్స చేయించుకున్న ప్రతాప రామకృష్ణ ను మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అన్నదాన కార్యక్రమ%శీ% జరిగిన అనంతరం వెళ్లి పరామర్శించి శాలువాతో సత్కరించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు. డాక్టర్. రవీందర్ బెజ్జంకి మాట్లాడుతూ అందరూ బాగుండాలి అందులో మనము ఉండాలి అని ప్రతాప రామకృష్ణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో ఉండాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, పాత సంతోష్, నంది సాయికుమార్, సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెదజల్లే పద్ధతిలో వరి సాగు లాభదాయకం..

**- వెదజల్లే పద్ధతిలో వరి సాగు సత్ఫలితాలిస్తుంది...**
**- కూలీల కొరతను అధిగమించవచ్చు...**
**- రైతులు శాస్త్ర సాంకేతికతను అవలంభించడం ద్వారా తక్కువ పెట్టుబడిలో అధిక దిగుబడి సాధించవచ్చు...**
**- కె. రామారావు గార్ల మండల వ్యవసాయధికారి...**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 28/అక్షరం న్యూస్:** రైతులు వరి సాగులో మేలుకువలు, శాస్త్ర సాంకేతికతను అవలంభించడం ద్వారా తక్కువ పెట్టుబడిలో అధిక దిగుబడులు సాధించవచ్చు అని గార్ల మండల వ్యవసాయధికారి కె. రామారావు తెలిపారు. వరి వెదజల్లే పద్ధతి ద్వారా రైతుకు నాటు పద్ధతిలో కన్నా ఒక ఎకరాకు ఆరు నుండి ఎనిమిది వేల రూపాయల వరకు పెట్టుబడి ఆదా అవుతుందన్నారు. వరి వెదజల్లే పద్ధతి ద్వారా నారు మడి పెంచే అవసరం ఉండదని అన్నారు. నాటు కూలిలు ఆదా అవుతాయి అని, 10 రోజుల ముందుగానే వరి కోతకు వస్తుందని అన్నారు. వరి వెదజల్లే పద్ధతి వలన ఒక ఎకరాకు 10కేజీల విత్తనం సరిపోతుందని తెలిపారు. సరైన సమయంలో కలుపు నివారణ చేపట్టాలని, విత్తనం వెదజల్లిన 20 నుండి 25రోజుల వ్యవధిలో కలుపు మందు స్ప్రే చేసి కలుపు సమస్య ను అదిగమించాలని కోరారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే మండల వ్యవసాయధికారిని సంప్రదించాలని కోరారు. రైతులతో క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## సక్రమంగా విధులకు హాజరై కుటుంబంతో పాటు

# కంపెనీ అభివృద్ధికి తోడ్పడండి



**- ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు**
**- విధులకు హాజరుకాని ఉద్యోగులకు కౌన్సిలింగ్**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 28 అక్షరం న్యూస్:** సక్రమంగా విధులకు హాజరై కుటుంబంతో పాటు కంపెనీ అభివృద్ధికి తోడ్పడి ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకోవాలని ఏపీఏ జీ.ఎం కె.వెంకటేశ్వర్లు అన్నారు. 2023 సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 100 మస్టర్లు చేయని వారు ఈ సంవ్సరం లో మే నెల వరకు కనీసం 50 పనిదినాలు(మస్టర్లు) కూడా హాజరుకాని ఉద్యోగులకు సెంటినరీ కాలనీలోని సి ఎస్ సి ఓ ఏ క్లబ్ లో శుక్రవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఏ.పి.ఏ ఏరియాలో గైర్హాజరు అవుతున్న 180 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 120 మంది వారి కుటుంబ సభ్యులతో హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎందుకు గైర్హాజరు అవుతున్నారని ఆరా తీశారు. అనారోగ్య సమస్య లు ఉన్నవారు సంబంధిత డాక్టర్ వద్దకు వెళ్ళాలని, ఉద్యోగులు గైర్హాజరు హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతోపాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాదించడాని ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, మీ కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని జి.ఎం కె.వెంకటేశ్వర్లు తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగన్నతులు పొందుతున్న వారిని ఆదర్శంగా తీసుకొని విధులకు సక్రమంగా హాజరుకావాలని, సింగరేణి సంస్థ ఉద్యోగులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు పర్యవేక్షిస్తామని, ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వర రావు, ఎస్ వో టూ జీ ఎం బి.సత్యనారాయణ, ఎ ఐ టి యు సి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జూపాక రాంచందర్, ఐ ఎన్ టి యు సి ప్రతినిధి ఎస్.సమయ్య, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, డి వై పి ఎం హరీష్, సీనియర్ పి. ఓ లు మతీన్ హుస్సేన్, ఎల్.రవిచంద్ర, పిట్ సెక్రటరీలు కొమరయ్య, గంగాధర్ లతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫాపూర్ ఎంఎస్‌పి గ్రామ అధ్యక్షునిగా కనకం రాజేష్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ జూన్ 28(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామంలో మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులుగా కనకం రాజేష్ ను ఎన్నుకున్నట్లు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బండారి సురేంద్ర మాదిగ తెలిపారు. అధికార ప్రతినిధిగా మాడుగుల సుధాకర్, ఉపాధ్యక్షుడిగా గంగారపు ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శిగా సర్జన్, సాయి, కార్యదర్శిగా ఎడ్ల సుధాకర్, మాదిగ యువసేన గ్రామ అధ్యక్షునిగా రెంటాల రాహుల్ , ప్రభుదాస్, చంద్రమౌళి లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మగౌరవ కవాతు నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేడే పీఏసీఎస్ చొప్పదండి సర్వ సభ్య సమావేశం




**చొప్పదండి/ కరీంనగర్,జూన్ 28( అక్షరం న్యూస్ ):** జిల్లా సహకార అధికారి ఆదేశానుసారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి యొక్క ప్రత్యేక సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి అధ్యక్షతన నేడు అనగా తేదీ 29.06.2024 శనివారం రోజున ఉదయం 9 గంటలకు చొప్పదండి సొసైటీ లో నిర్వహించబడును. ఇట్టి సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టబడే రైతు భరోసా పథకానికి సంబంధించిన సూచనలు సలహాలు సంఘ సభ్యుల నుంచి ప్రభుత్వం వారు కోరడం జరిగింది. కావున ఇట్టి సమావేశానికి సభ్యులందరూ తప్పక హాజరై రైతు భరోసా పథకానికి సలహాలు సూచనలు అందజేయగలరని కోరుచున్నామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.చొప్పదండి కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి కోరారు.

## చొప్పదండిలో మూడు రోజులు యోగా తరగతులు

**-పతంజలి యోగా ఆధ్వర్యంలో యోగా తరగతులు**
**పతంజలి యోగా సమితి తెలంగాణా మహిళా అధ్యక్షురాలు**
**-శ్రీమతి మంజులశ్రీ ఆధ్వర్యంలో యోగా తరగతులు**



**చొప్పదండి /కరీంనగర్,జూన్ 28 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి గ్రామ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తేదీ:28, 29, 30వ రోజున యుపిఎస్ గ్రౌండ్ నందు ఉచిత పతాంజలి యోగ కార్యక్రమం ప్రారంభం అయినది. ఈ యొక్క యోగా తరగతులు ఉదయం 5:00 నుండి 7 గంటల వరకు జరుగుతాయని, యోగాకు తీసుకురావాల్సిన వస్తువులు కార్పెట్, వాటర్ బాటిల్ తీసుకుని రాగలరని తెలిపారు. ఈయొక్క యోగా తరగతులు పతంజలి యోగా సమితి తెలంగాణా అధ్యక్షురాలు శ్రీమతి మంజూశ్రీ ఆధ్వర్యంలో జరుగునని నిర్వాహకులు తెలిపారు.